ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ | ఆదివారం 25 డిసెంబర్ 2011

# ఐదేళ్లలో వెయ్యి కోట్ల టర్నోవర్

**పిబిఇఎస్ పెన్నార్ లక్ష్యం • ప్రీ ఇంజనీర్డ్ నిర్మాణాలకు పెరుగుతున్న డిమాండ్**

**20-25 శాతం వృద్ధి రేటుకు అవకాశం**

ఇంటర్వ్యూ

దేశీయ నిర్మాణ రంగంలో ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్న కొత్త ట్రెండ్ ప్రీ ఇంజనీర్డ్ బిల్డింగ్ టెక్నాలజీ. తొంబయ్యవ దశకంలో దేశంలోకి ప్రవేశించిన ఈ టెక్నాలజీ ఇటీవల కాలంలో బాగా పాపులర్ అయింది. ఫ్యాక్టరీ భవానాలు, డిఫెన్స్ కేంద్రాలు, వేర్ హౌజ్‌లు, రిటైల్ సూపర్ మార్కెట్లు, ఎయిర్ క్రాఫ్ట్ హాంగర్స్, విద్యుత్ కేంద్రాలు... వీటి నిర్మాణంలో ప్రీ ఇంజనీర్డ్ బిల్డింగ్ టెక్నాలజీ ప్రాధాన్యత పెరుగుతోంది. హైదరాబాద్ సంస్థ పిబిఇఎస్ పెన్నార్, దేశీ, విదేశీ సంస్థలనుంచి తీవ్రమైన పోటీని తట్టుకుంటూ ఈ పరిశ్రమలో తన ముద్రను బలంగా వేస్తోంది. ప్రీ ఇంజనీర్డ్ బిల్డింగ్ పరిశ్రమ గురించి, ఈ రంగంలో పట్టుబిగించేందుకు పిఇబిఎస్ పెన్నార్ అనుసరిస్తున్న వ్యూహాల గురించి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పివి రావు ఆంధ్రజ్యోతి బిజినెస్ బ్యూరోతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు...

### గత పదేళ్లుగా...

దేశీయ మార్కెట్‌లో ప్రీ ఇంజనీర్డ్ బిల్డింగ్ సిస్టమ్స్ పట్ల గత పదేళ్లుగా అంటే 2000 నుంచి ఆసక్తి బాగా పెరిగింది. మాంద్యం, ఆర్థిక సంక్షోభం దెబ్బకు సంపన్నదేశాల్లో ఉక్కు తలసరి వినియోగం తగ్గినప్పటికీ భారత్‌లో ఉక్కు తలసరి వినియోగం 9-11 శాతం మధ్య పెరిగే అవకాశం ఉంది. ఇందుకు కారణం గత కొన్నేళ్లుగా భారత్ సాధిస్తున్న వృద్ధిరేటు. తాత్కాలికంగా ప్రతికూల పరిస్థితులు ఎదురైనా రానున్న రోజుల్లోనూ భారత్ వృద్ధి రేటు కొనసాగుతుందనే అంతర్జాతీయ ఇన్వెస్టర్లు విశ్వసిస్తున్నారు. విద్యుత్, రవాణా, మౌలిక వసతులు, కమొడిటీలు ... వంటి రంగాల్లో కార్యకలాపాలు జోరుగా సాగుతున్నాయి. పారిశ్రామిక భవనాలు, గోడౌన్లు, సరుకుల పంపిణీ కేంద్ర కార్యాలయాలు.... ఇలా నిర్మాణాల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈ నిర్మాణాల్లో క్రమంగా పిబిఇఎస్ వాటా పెరుగుతోంది. దేశీయంగా పిబిఇఎస్ రంగంలో వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాల్లో కలిపి పదిహేను సంస్థల వరకు ఉన్నాయి.

### పిబిఇఎస్ ఎందుకంటే...

మ్పకు చాలా అడ్వాంటేజెస్ ఉన్నాయి.


పివి రావు

వైవిధ్యానికి అవకాశం ఉండటం, హై టెక్నాలజీ కావడం, కాంక్రీట్ నిర్మాణాలతో పోలిస్తే చాలా తక్కువ వ్యవధిలో నిర్మాణాలను పూర్తి చేసే వెసులుబాటు, అవసరమైతే నిర్మాణాలను తరలించగల సౌకర్యం, మెయింటెనెన్స్ సమస్యలు లేకపోవడం, భూకంపాలను తట్టుకోగలసామర్థ్యం., ...ఇవన్నీ ఈ పిఇబి టెక్నాలజీకి పెరుగుతున్న ఆదరణకు కారణాలు. ప్రస్తుతం దేశీయంగా మొత్తం పారిశ్రామిక నిర్మాణాల్లో పిఇబి వాటా కేవలం 10- 15 శాతం మాత్రమే. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ వాటా 95 శాతం వరకు ఉంది. ప్రజలు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారుల్లో పిఇబి టెక్నాలజీపట్ల పెరుగుతున్న అవగాహన, ఆదరణ కారణంగా రానున్న రోజుల్లో ఈ రంగంలో వృద్ధి రేటు 20-25 శాతం ఉంటుందని భావిస్తున్నాం. ప్రస్తుతం పిఇబిఎస్ మార్కెట్ సైజు 4000 కోట్ల రూపాయల వరకు ఉంది. పైగా సంప్రదాయక స్టీల్ నిర్మాణాలతో పోలిస్తే పిఇబిఎస్‌లో బరువు 30 శాతం తక్కువగా ఉంటుంది. దీనికి కారణంగా రీసైకిల్డ్ మెటీరియల్ వాడటమే. ఇది పర్యావరణ అనుకూలం కూడా.

### పిబిఇఎస్ పెన్నార్ గురించి..

పిఇబిఎస్ పెన్నార్‌ను 1400 కోట్ల టర్నోవర్ ఉన్న పెన్నార్ ఇండస్ట్రీస్ ప్రమోట్ చేసింది. మెదక్ జిల్లా సదాశివపేటలో మా ఉత్పత్తి కేంద్రం ఉంది. కొన్నిరకాల టెక్నాలజీకి సంబంధించి అమెరికా సంస్థ ఎన్‌సిఐతో మాకు టైఅప్ ఉంది. పారిశ్రామిక భవనాలు, భారీ గోడౌన్లవంటివే కాకుండా కమర్షియల్, రెసిడెన్షియల్ బిల్డింగ్స్‌ను కూడా మేం నిర్మిస్తున్నాం. అవసరాన్ని బట్టి తరలించగల వెసులు

కోసం ప్రభుత్వం పిఇబిఎస్ నిర్మాణాలు చేపడుతోంది. ఈ కాంట్రాక్టులు కూడా మేం దక్కించుకుంటున్నాం. రాజస్థాన్‌లో అల్ట్రాటెక్ సిమెంట్స్ కోసం 350 మీటర్ల పొడవు 99 మీటర్ల వెడల్పుతో కాలమ్స్, పిల్లర్స్ లేకుండా భారీ ఫ్యాక్టరీ బిల్డింగ్‌ను నిర్మిస్తున్నాం. పూణెలో రిలయన్స్ రిటైల్ కోసం 4.5 లక్షల చదరపు అడుగుల వైశాల్యంతో తొలి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని నిర్మిస్తున్నాం. భారత్ బయోటెక్ ఆర్అండ్‌డి కేంద్రం కోసం ఐదంతస్తుల భారీ భవనాన్ని నిర్మిస్తున్నాం. మా కస్టమర్స్‌లో ఎల్అండ్‌టి, ప్రాక్టర్ అండ్ గ్యాంబుల్, బోష్, గోద్రెజ్, రిలయన్స్, థర్మాక్స్, మై హోమ్ సిమెంట్స్, అల్ట్రాటెక్, డాక్టర్ రెడ్డీస్, జెఎస్‌డబ్ల్యు, సేఫ్ ఎక్స్‌ప్రెస్, హెచ్‌సిసి, గామన్ ఇండియా, మిలటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్, భారత్ బయో, గ్లాండ్ ఫార్మా వగైరా కంపెనీలున్నాయి.

### టర్నోవర్.. అంచనాలు

ఉత్పత్తి కేంద్రం సామర్థ్యాన్ని 30 వేల టన్నుల నుంచి గత ఏడాది 60 వేల టన్నులకు పెంచాం. ఇప్పుడు దానిని 90 వేల టన్నులకు పెంచుతున్నాం. తొలివిడత విస్తరణపై పదికోట్ల రూపాయలు, రెండో విడత విస్తరణపై మరో 10 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నాం. వచ్చే మార్చికల్లా విస్తరణ పూర్తవుతుంది. 2012-13 నాటికి ఉత్తర భారత దేశంలో కూడా ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసే ఆలోచన ఉంది. దానిని రాజస్థాన్‌లో ఏర్పాటు చేస్తాం. 2010-11లో పిఇబిఎస్ పెన్నార్ 165 కోట్ల టర్నోవర్‌పై 6.5 కోట్ల రూపాయల లాభం సాధించింది. ఈ ఏడాది 265 కోట్ల రూపాయల రాబడి అంచనావేస్తున్నాం. వచ్చే ఐదేళ్లలో టర్నోవర్‌ను 1000 కోట్ల రూపాయలకు తీసుకుపోవాలన్నది మా లక్ష్యం.

